# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 34
22-8-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి


# సమర సన్నద్ధతలో నెల్లూరులో సి. పి. ఎం. - ఆర్. ఎస్. ఎస్. లు!

**ప్రతివీధిలో పోలీసుగుడారం- రాత్రీ పగలు సంచారం!**

మా ప్రత్యేక విలేఖరి

నెల్లూరులో సి. పి. ఎం. ఆర్. ఎస్. ఎస్. సంస్థలు సమరానికి సన్నద్ధమౌతున్నాయి. ఇరుపక్షాలూ తమ సైన్యాలను మొహరిస్తున్నాయి; పరస్పరం కవ్వింపు చర్యలకు తలపడుతున్నాయి; ఉభయ నాయకులూ ఉద్రేకపూరిత ప్రకటనలు చేస్తున్నారు; ప్రతీకారేచ్ఛతో సెగలు గ్రక్కుతున్నారు; టౌనులో ఏమూల చూసినా ఉద్రిక్తవాతావరణం అలముకొని వుంది; భయకంపిత పరిస్థితి నెలకొని వుంది.

నిజానికి, చాలాకాలంనుండే నెల్లూరులో ఆర్. ఎస్. ఎస్. మార్క్సిస్టుల సంబంధాలు హింసాత్మకంగావున్నాయి. కాలేజీవిద్యార్థిసంఘాల ఎన్నికలలో అవి అడపాదడపా బయటపడుతుండేవి. కాని, మొన్న 14 తేది ఉదయం భక్తవత్సల నగర్‌లో ఉభయులూ తొలిసారిగా కత్తులు నూరుతున్నారు; తలపడి కొట్లాడుకున్నారు.

భక్తవత్సలనగర్ మొదటినుంచి మార్క్సిస్టులకు బలమైనస్థానం. అక్కడ ఇళ్ళస్థలాల దురాక్రమణ, తొలగింపు నిరోధక కార్యక్రమాలన్నీ వారి శాసనానుసారమే నడుస్తుంటాయి. ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు కొందరు అక్కడకువెళ్ళి తమశాఖను నెలకొల్పారట. ఆప్రాంతం యువకులు కొందర్ని చేర్చుకుని ప్రతిదినం పెరేడ్, డ్రిల్లు చేయిస్తున్నారట. ఇది మార్క్సిస్టులకు కోపం తెప్పించినట్లుంది. వారుకూడా తనిగట్టుకుని ఆర్ ఎస్ ఎస్ పెరేడ్ ప్రక్కనే, అదేసమయంలో ప్రతిదినం తమ కార్యకర్తలచేత కవాడి ఆడించడం మొదలుపెట్టారట. పెరేడ్ సమయంలో ఒకరికి వ్యతిరేకంగామరొకరునినాదాలుచేయడం, కవ్వించుకోవడం జరుగుతుండినదట. 14 తేది ఉదయం ఈకవ్వింపు శృతిమించి, మార్క్సిస్టులు దాదాపు50మంది కలిసి ఆర్.ఎస్.ఎస్ వారిపై దాడిచేసి చితకదన్నారట.

అప్పటినుంచి మొదలైంది ఉద్రిక్తత. ఈ సంఘటన జరిగిన వెంటనే ఎస్. పి. శ్రీ ఆర్ ఆర్ గిరీశకుమార్ ఇరుపక్షాల నాయకులనూ సంప్రదింపులకు పిలిచి, శాంతి ప్రయత్నాలు చేశారు; సి పి ఎం అని అనుమానంకల్గిన నలుగురైదుగురిని 15తేదిఉదయం ఆర్ఎస్ఎస్చితకబాదించిందట; వారి ఇళ్ళపైబడి ఆడవారినికూడా బెదిరించివచ్చారట. 16 తేది ఉదయంవరకు చెదురు మదురుగా ఈ దాడులు కొనసాగినట్లున్నాయి.


తిరిగి ఈరోజు (22 తేది) వరకు ఎటువంటి సంఘటనలు జరుగలేదుకాని, జరుగుతాయేమోనని సందేహంతో టౌనంతా పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ప్రతివీధి మొగుదాలలో శిరస్త్రాణాలు ధరించి, లాఠీలుచేతబట్టిన పోలీసులను నిలబెట్టారు. రాత్రీ పగలు వైర్‌లెస్ సెట్లతో పోలీసు వాహనాలు గస్తీతిరుగుతున్నాయి. ముందు జాగ్రత్తచర్యగా మంగళగిరినుంచి ఒక ప్రత్యేక బెటాలియను తెప్పించారు. ఎస్. పి. గారు రాత్రీ పగలు నిద్రలేకుండా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. గుంటూరు రేంజి డి. ఐ. జి. శ్రీ సుకుమార కూడా నెల్లూరు వచ్చారు. ఎటువంటి పరిస్థితి ఎదురైనా, ఎదుర్కోడానికి తాము సన్నద్ధంగావున్నామని, అయితే ఉభయ పార్టీలూ హింసాకాండకు తలపడకుండా వుండాలని ఎస్. పి. గారు విజ్ఞప్తిచేశారు.

అయితే ఈ శాంతి వచనాలు ఉభయ నాయకుల చెవికెక్కుతున్నాయా అంటే, సందేహమే. ఇద్దరూ విడివిడిగా చేసిన చేస్తున్న ప్రకటనలతోకూడా ఉద్రేకం స్పష్టంగా కన్పిస్తూంది. పోలీసులు తమకు రక్షణ కల్పించడంలో విఫలమైనారని ఇద్దరూ విమర్శించారు. తమంతట తాము ఎటువంటి దాడులకూ పాల్పడమని, అయితే ఎదుటివారు తమపైకివస్తేసహించమని ఇద్దరూ చెప్తున్నారు. జక్కా వెంకయ్య గారైతే, ఆర్. ఎస్. ఎస్. ను తగిన

—కొరవ 12వ పేజీలో


నెల్లూరు వినాయకలో

175 వ రోజు




సాటిలేని మేటి

ECtv




ఇప్పుడు పూర్తిసర్వీసు సదుపాయాలతో నెల్లూరు టౌనులో మావద్ద లభిస్తున్నది.

Authorised Sales & Service Dealers

గాయత్రి ఎలక్ట్రానిక్స్
సూపర్‌మార్కెట్ దగ్గర
17/129, ట్రంకురోడ్డు
నెల్లూరు.
ఫోను: 6273

గాయత్రి ఎలక్ట్రానిక్స్
8, జి. వి. యస్. ఆర్. కాంప్లెక్స్
పాత నెహ్రూ మాన్షన్
మద్రాసు బస్టాండు దగ్గర
నెల్లూరు-524 003

# సమర సన్నద్ధత (మొదటి పేజీ తరువాయి)

గుణపాఠం చెప్పాలనుకూడా పెద్ద రించారు. అక్కరకొచ్చే అన్నది వీరికి ఊకపరమైపోయింది.

పొగతోటలోని ఆర్. ఎస్. ఎస్. ఆఫీసును 15 వతేదీ పోలీసులు సీలువేశారు; కత్తులు కటార్లవంటి ఆయుధాలు పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు 22 మంది బి. జె. పి., ఎ. బి. వి. పి. కార్యకర్తలను అరెస్టు చేసి రిమాండుకు పంపారు.

సి పి ఎం తరఫునకూడా 8 మంది అరెస్టయ్యారు; మరొక ముగ్గురో నలుగురో అరెస్టు కావచ్చునని తెలుస్తూంది. మార్క్సిస్టు ఆఫీసుమాత్రం పోలీసులు సోదాచేయలేదు. పోలీసులు అందుకు వెళ్ళినప్పుడు జక్కా వెంకయ్య లోపల విశ్రాంతి తీసుకుంటున్నందువల్ల వెనక్కు వెళ్ళిపోయారట. ఈ వార్తను వెంకయ్య గారుకూడా ఖండించలేదు. దానితోపాటు పార్టీ ఆఫీసులో ఆయుధాలు వుండడంలో తప్పులేదని, ఆత్మరక్షణకు అవసరమని ఆయన అన్నారు. వారి ఆఫీసులో ఆయుధాలు వున్నాయోలేవో మనకు తెలియదుకాని, దాదాపు వందమంది కార్యకర్తలు, 50, 60 మంది విద్యార్థులు మాత్రం అక్కడ వుంటున్నారు. వారికి భోజనాది వసతులుకూడా పార్టీయే సమకూరుస్తున్నట్టుంది. ఇంత మందిని ఎందుకు మోహరించివున్నారో తెలియదు.

విచిత్రమైన విషయమేమిటంటే, ఇంత ఉద్రిక్త వాతావరణం ఏర్పడినప్పటికీ అటు సి. పి. ఎం. ఇటు ఆర్ ఎస్ ఎస్ సంస్థల మధ్య ప్రత్యక్ష స్పర్థ లేదని వున్నట్టు ఎవరూ చెప్పడంలేదు. కాలేజీ విద్యార్థి సంఘం ఎన్నికలలో ఎస్ ఎఫ్ ఐ, ఎబివిపి విద్యార్థులమధ్య రేగిన కలహాలనే ఇద్దరూ ప్రస్తావిస్తున్నారు. ఆవేశ కావేషాలు పెరిగిందీ పెంచుకున్నదీ ఈ సంస్థలేనట. మనవిద్యార్థుల రాజకీయాలు ఎంతటి వెర్రితలలు వేస్తున్నాయో చూడండి!

పోలీసు బందోబస్తు కొంచెం అతిగానే లేకుంటే నెల్లూరు ఈపాటికే పెద్ద యుద్ధరంగమైపోయి వుండేదన్నమాట వాస్తవం. భక్తవత్సలనగర్ కొట్లాట తర్వాతరోజు రెండుపక్షాలవారూ కర్రలు, కత్తులుపట్టుకుని బహిరంగంగానే టౌనులో తిరిగారు. అదృష్టవశాత్తు అరోజేమీ సంఘటనలు జరగలేదు.

మార్క్సిస్టుల వైపునుంచి 'పోలీసుల పైన చెప్పుకోదగిన ఫిర్యాదులేవీలేవుగాని ఆర్ ఎస్ ఎస్ వారు మాత్రం పోలీసులే పరిస్థితిని కృతి తప్పిస్తున్నారని ఆరోపిస్తున్నారు. భక్తవత్సలనగర్ కొట్లాటలో తమపై దాడిచేసి 9 మందిని తీవ్రంగా కొట్టిన సి పి ఎం కార్యకర్తలను అరెస్టు చేయడంలో పోలీసు అలక్ష్యంవహించిందన్నది ప్రథమఫిర్యాదు; టౌను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళి ఎబివిపి విద్యార్థులపై అనవసరంగా కక్ష పెంచుకొని, సంస్కారహీనంగా వ్యవహరిస్తున్నాడని, తామెంతో పవిత్రంగా చూసుకొనే ఆర్ ఎస్ ఎస్ ఆఫీసులో పోలీసులు పేకాట వంటి వ్యసనాలు తీర్చుకుని, అపవిత్రం చేశారని, కాలేజీ ఎన్నికలప్పుడు తమ విద్యార్థులను మార్క్సిస్టులు కొడితే ఇప్పటికీ ఆ కేసులు కోర్టుకెక్కకుండా పోలేదని బిజెపి నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు ఆరోపణ. తమవారిని అన్యాయంగా మార్క్సిస్టులు కొట్టినా, పోలీసులు అనవసరంగా అరెస్టుచేసినా తాము మాత్రం ప్రతీకారచర్యలకు పాల్పడమని, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలందరినీ గోవా వరదబాధితులకు సహాయ కార్యక్రమాలకు పంపిస్తున్నామని చెప్పారు.

మొత్తంమీద ఇప్పుడుమాత్రం పరిస్థితి ప్రశాంతంగానేవుంది. ఇంతటితో సద్దుకుంటారా, లేక పోలీసు సహరా తగ్గినతర్వాత తిరిగివిజృంభిస్తారాఅన్నది వేచిచూడదగిన విషయం. భక్తవత్సలనగర్ కొట్లాట తర్వాత పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తపడిన ఎస్ పి. ని మాత్రం అభినందించితీరాలి ఆయన అంత అప్రమత్తతతో వ్యవహరించక పోతే నెల్లూరు మరొక కేరళ అయి వుండేది. ★


## WANTED

Lecturer in Physics & Zoology.

Contact immediately

CORRESPONDENT,

D. R. W. College,

GUDUR, Nellore Dist.


# కోవూరు గ్రామ పంచాయితీ

(8వ పేజీ తరువాయి)

| | | |
|---|---|---|
| 58) అన్నం రమణారెడ్డి ఇంటినుండి ఆర్ బి. రామ ఇంటి వరకు రోడ్డు రిపేరు చేయుట | 7000/- | 350/- .. |
| 59) వీరపురెడ్డి నరసారెడ్డి ఇంటినుండి యరమూరి గోపాలరెడ్డి ఇంటివరకు మెటల్ రోడ్డువేయుట | 5500/- | 275/- .. |
| 60) కొత్తూరు రామమందిరం రోడ్డులో కాలువపై RCC స్లాబులువేయుట | 8600/- | 430/- .. |
| 61) కోనేటికయ్యలులో కాకి రమణమ్మ ఇంటి వద్దనుండి గ్రావెల్ రోడ్డు వేయుట | 2800/- | 140/- .. |
| 62) కోనేటి కయ్యలలో యల్లం వీరారెడ్డి ఇంటి వద్ద పబ్లిక్ ట్యాప్ యేర్పాటుచేయుట | 1600/- | 80/- .. |
| 63) కోనేటి కయ్యలులో కొండా నాగరాజు ఇంటి వద్ద పబ్లిక్ ట్యాప్ యేర్పాటు చేయుట | 1600/- | 80/- .. |
| 64) కోనేటి కయ్యలలో తిరపతి గోపాలయ్య ఇంటివద్ద పబ్లిక్ ట్యాప్ యేర్పాటుచేయుట | 1600/- | 80/- .. |
| 65) కోనేటి కయ్యలులో వేమయ్య ఇంటివద్ద పబ్లిక్ ట్యాప్ ఏర్పాటుచేయుట | 1600/- | 80/- .. |
| 66) మశీదువీధిలో కాలువ నిర్మించుట | 1300/- | 65/- .. |
| 67) లక్ష్మీనగరు ఎలిమెంటరీ పాఠశాల నుండి కృష్ణవేణమ్మ ఇంటి వరకు గ్రావెల్ రోడ్డు వేయుట | 1200/- | 60/- .. |
| 68) జక్కలవారివీధిని గ్రావెల్ చేయుట | 300/- | 15/- .. |
| 69) మంగలియలు GNT రోడ్డు నుండి ఉలవపాటి వెంకయ్య ఇంటివరకు మెటల్ రోడ్డు వేయుట | 1900/- | 95/- .. |

-టి. రమణయ్య కార్యనిర్వహణాధికారి



మేమంటే ఎంతో అభిమానం, ఆదరణ చూపించి

నిరంతరం మా హృదయాంతరాలలో నిల్చిపోయిన

మా ఇలవేల్పు మా అవ్వ

# మాగుంట కృష్ణమ్మగారి

## చతుర్థ వర్ధంతి

**23-8-86 తేది శనివారం**

నెల్లూరులో జరుగును.

ఆమె పవిత్రాత్మకు భగవంతుడు

శాంతిని చేకూర్చమని ప్రార్థిస్తూ-

మాగుంట సుబ్బరామ రెడ్డి మరియు సోదరులు

సిద్దవరపు మధుసూదన రెడ్డి

సంపాదకుడు ముద్రాపకుడు ప్రకాశకుడు నెల్లూరు శ్రీరామమూర్తి, జమీన్‌రైతు ప్రెస్, 17/170, అచ్యుతాపురం వీధి, నెల్లూరు 524001